http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 25 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



భారీగా మావోయిస్టుల

## లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు




## ప్రయాణం... భారమే


- అమెరికా వద్దంటోంది..
- ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్
- హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలు




## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

- 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!
- 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్
- బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం?




- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం
- రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీ లు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు
- ప్రభుత్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ
- రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు

### 29న స్థానిక షెడ్యూల్ విడుదల?

- స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతున్నటం తో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏ ర్పాట్లు జరిగిపోయాయి. ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 - మిగతా3లో



హంతకుడే సంతాప సభ

## పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు

- కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారు.
- కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు
- 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే
- చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు
- సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్



- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం
- నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు
- వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు.. దేశం అంతటా ఇలానే ఉంది.
- తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నాం

## బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

# అన్నింటిలో విఫలం

- కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుంది
- ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు.



హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం బుధవారం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పదాధికారులకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుందని.. ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం విశ్వకర్మ - మిగతా3లో



### నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు!

- జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు
- జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడి

# గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్



- నియామకాలు జరుపుకోవచ్చు
- గ్రూప్-1 ర్యాంకర్లకు గుడ్‌న్యూస్..
- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా
- గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు..

హైదరాబాద్

గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యుయేషన్ నిర్వహించాలని, - మిగతా3లో

# బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక



**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే, రూ. 25 కోట్లకు పైగా విలువైన ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులలో అత్యంత వెనుకబడిన తరగతులకు (ఈబీసీ) రిజర్వేషన్లు కల్పిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పట్నాలో జరిగిన అతి పిఛ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో రాహుల్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని హామీనిచ్చారు. నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు. వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు. దేశం అంతటా ఇలానే ఉంది. తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నామని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ, జేడీయూ ప్రభుత్వం ఈబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. న్యాయ సంకల్ప్ సింపోజియంలో పది అంశాల తీర్మానాన్ని రాహుల్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు దీనిని అమలు చేస్తామని తెలిపారు. 'ఎక్స్'లో కాంగ్రెస్ పోస్ట్ లోని వివరాల ప్రకారం పది అంశాలు..

1. అత్యంత వెనుకబడిన తరగతులపై దురాగతాల నివారణ చట్టానికి ఆమోదం.
2. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ఈబీసీలకు రిజర్వేషన్లను 20శాతం నుండి 30శాతానికి పెంచడం.
3. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయడానికి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌ను సవరించడం.
4. నియామకాలలో సముచితమైనది కాదు (ఎన్ఎఫ్ఎస్) నిబంధన చెల్లదని ప్రకటించడం.
5. ఈబీసీ జాబితా రూపకల్పనలో సమతుల్యానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం.
6. భూమిలేని కుటుంబాలకు భూమిని కేటాయించడం.
7. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈబీసీల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు.
8. విద్యా హక్కు చట్టం (2010) కింద ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఈబీసీ, ఓబీసీ, దళిత, గిరిజన వర్గాల పిల్లలకు కేటాయింపు.
9 రూ.25 కోట్ల వరకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ఈబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం.
10. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5) కింద అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్లను వర్తింపజేయడం.

బీహార్ ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ప్రముఖ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు కొనసాగుతున్నాయి.

# ప్రయాణం... భారమే




**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి. 2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**


ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్





ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు

## లేహ్ లద్దాక్‌లో తీవ్ర ఉద్రిక్తత.. కేంద్రం సంచలన నిర్ణయం



ఢిల్లీ: లద్దాఖ్‌లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో నలుగురు మృతిచెందగా, 50 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హెూదా ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లేహ్ నగరంలో ఆందోళనకారులు బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. పెద్ద సంఖ్యలో యువత నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నిరసనలపై కేంద్రం బ్యాన్ విధించింది. ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. హింస చెలరేగడంతో లద్దాఖ్ ఉద్యమకారుడు, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తన 15 రోజుల దీక్ష విరమించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హెూదా కోరుతూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆయన దీక్షను ముగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నగరంలో ఆంక్షలు విధించారు. వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ఇది 'జెన్-జెడ్ విప్లవం'గా అభివర్ణించారు. లద్దాఖ్‌ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రదర్శనలపై నిషేధం విధించిన ప్రభుత్వం.. శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో.. రాష్ట్ర హెూదా, 6వ షెడ్యూల్ అమలు కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర హెూదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు లేహ్ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు.

## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు..!



జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. అయితే జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియా %జం% భారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు వేర్వేరు కేటగిరీలకు సంబంధించినవై ఉన్నప్పుడు ఆయా స్థానాలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించాలని నాడు ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. జమ్ముకశ్మీర్‌లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్‌లో చేరడంతో పంజాబ్‌లో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు




**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు.. జార?ండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మా వోయిస్టులు మృతి చెందారు. అలాగే జార?ండ్‌లో కూడా భద్రతా బలగాలకు, మావో యిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు




**చెన్నై :** గతంలో అనేక స్లాబులున్న జీఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది

# కాంగ్రెస్ పార్టీ తీరు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్ ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**

కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**299ని మేం ఒప్పుకోలేదు..**

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది. 299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా డంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం

**నిజామాబాద్ :** బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం రేషన్ కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండగకు చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది. దీంతో ప్రభుత్వంపై మహిళల కొంత వ్యతిరేకత వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని ఈ ఏడాది కొన సాగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరెలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళ శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్ లో భాగంగా వారికి దసరా పండును పురస్కరించుకొని రెండేసి చీరెలను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. నాణ్యత




విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చీరెలను జిల్లాలోని మండలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా చీరెలు రానున్నాయి. అయితే చీరెలను ఎక్కడ భద్రత పరిచేది స్టాక్ పాయింట్ల వివరాలను ప్రభుత్వం ముందే తెప్పించుకుంది. జిల్లాలోని 7 మండల సమాఖ్యలను చీరలను నిల్వ చేసేందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్ హెచ్ జీ సభ్యులకు అందించనున్నారు. గతంలో రేషన్ కార్డు ఆధారంగా అందించగా ప్రస్తుతం స్వశక్తి సభ్యుల వారీగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**జిల్లాలో 2 లక్షలకుపైగా మహిళా సంఘాల సభ్యులు..**

ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్ని సంఘాలు ఉన్నా యి.? ఎంత మంది సభ్యులు ఉన్నారు.? అనే లెక్కలు తీశారు. అంతే గాకుండా మెప్మా సిబ్బందికి పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,79,417 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 24,272 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 2,03,689 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారు. వీరందరికి చీరల పంపిణీ జరగనుంది. డ్రెస్ కోడ్ లో భాగంగా అన్నీ ఒకే రంగుతో ఒకే విధంగా ఉంటాయి. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసీ చీరలు పంపిణీ చేస్తారు. కానీ ఈ సారి మాత్రం ప్రస్తుతం ఒక చీర నే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటి సారి. గత సంవత్సరం ఇవ్వలేదుఅంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేస్తారు. మహిళకు రెండు రకాల చీరలను అందిస్తుండగా ఇందులో ఆరున్నర మిటర్ల చీరలు, 9 మిటర్ల చీరలు ఉంటాయి. చీరల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క చీర సుమారు రూ. 800 విలువ ఉంటుందని చెబుతున్నారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు పంపిణీ చేసే చీరెలను రాష్ట్రంలోని వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ఎంపిక చేసిన డిజైన్లలో చీరలు తయారయ్యాయి. మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా.. మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్-1 నిర్వహణ రూల్స్‌లో.. రీవాల్యూయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్(%వశ్రీఖఅస్త్రుఖు ఎఅస్త్రష్ట జశీబతీ ణఅజఅంఅశీఅ దీవఅష్ట్ర%) దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం?

-మొదటిపేజీ తరువాయి

ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. దీంతో ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ చేస్తుంది.

విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలోఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జివో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జివో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్దంగా ఉంది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డిఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమవద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని కోరారు.

## అన్నింటిలో విఫలం

-మొదటిపేజీ తరువాయి

పథకం కింద ఆదుకుంటోందని తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని.. ఇందుకు ప్రత్యేక జివో ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వ్యాఖ్యానించారు. 'జీఎస్టీ మేం తెచ్చాం.. తగ్గించాం'రామచందర్ వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. దేశంలో పన్నులు తగ్గించిన ఘనత మోదీది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం ఆరోగ్య శ్రీ పథకం నిధులు ఇవ్వలేకపోతోందన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని... యూరియా కొరతకు కారణం కాంగ్రెస్ పాలన వైఫల్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన చూశారని.... కాంగ్రెస్ పాలన చూశారని.. ఒక్కసారి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు.

**రాష్ట్ర పదాధికారులకు రామచందర్ రావు సూచనలు**

'హైదరాబాద్ వదిలేద్దాం.. గ్రామాలకు వెళదాం. కేంద్ర పథకాలను ప్రజలకు వివరిద్దాం. తెలంగాణకు ఇప్పటి వరకు 12 లక్షల కోట్ల రూపాయల నిధులను ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను, తప్పిదాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం. జూబ్లీహిల్స్ ఎన్నికలలో విజయం కోసం కష్టపడి పనిచేద్దాం. జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వస్తాయి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## పత్తి కొనుగోలుకు సీసీఐ యాప్

**అదిలాబాద్ :** రైతులు పత్తి అమ్ముకోవాలంటే మధ్యవర్తుల దోపిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త యాప్ విధానం తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ రైతులు పంట అమ్ముకునేదుకు తమ వివరాలు, పంట సాగుకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి. ఇలా చేయడం ద్వారా సెంటర్ల వద్ద రైతుల రద్దీని కంట్రోల్ చేయడమే కాకుండా.. అక్రమాలను అడ్డుకోవచ్చని సీసీఐ అనుకుంటోంది. కపాస్ కిసాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మె?బైల్ నంబర్, అడ్రస్‌తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం ఏ మార్కెట్‌లో పత్తి అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలి. అంతేకాదు భూమి సొంతమా, కౌలుదారా చెప్పాలి. పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కొలత రకం, రైతుకు ఉన్న మె?త్తం భూమి, పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం లాంటి వివరాలు ఇవ్వాలి. రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటన్నింటితో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేయాలి. మార్కెట్, తేదీ, టైమ్‌లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్లను అనుమతి ఇస్తారు. సెంటర్ల వద్ద రైతులు వెయిట్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. స్మార్ట్‌ఫోన్, వ్యవసాయ అధికారుల వద్ద స్లాట్ బుక్ చేసుకోవచ్చు. పారదర్శకంగా పత్తి సేకరణ, మధ్యవర్తులను అరికట్టడానికి, రైతుల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి సీసీఐ కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకొచ్చింది. గతంలో వ్యాపారులు రైతుల నుండి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేసి, తరువాత దానిని సీసీఐకి కనీస మద్దతు ధరకు విక్రయించారు. ఇప్పుడు కార్పొరేషన్ ఈ పద్ధతిని అరికట్టాలని యోచిస్తోందిమెదక్ జిల్లాలోని ఎంపిక చేసిన కొనుగోలు కేంద్రాలలో యాప్ ఆధారిత సేకరణను పైలట్ ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ సంవత్సరం 4.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 3.50 లక్షల ఎకరాలు సాగు చేశారు. సిద్దిపేటలో రైతులు 1.08 లక్షల ఎకరాల్లో, మెదక్‌లో కేవలం 35,000 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు తెలుస్తోంది.


## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి

కట్టు బొట్టులో నేపాల్, భారత్ ఒకటేనని మన ప్రధాని అంటున్నారు. అట్లే అక్కడ ఇక్కడ పాలకుల అవినీతిలో, యువత నిరుద్యోగంలో కూడా ఒకటేనా? 187 ప్రపంచ దేశాలలో అవినీతిలో నేపాల్ 107వ స్థానంలో ఉండగా భారత్‌ది 96వ స్థానం. మానవ వనరుల అభివృద్ధిలో నేపాల్ 145వది కాగా, భారత్ 130వది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా దేశ సంపద ఉండగా, నేపాల్‌లో పది శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా ఆ దేశ సంపద ఉన్నది. మన దేశంలో గాని నేపాల్‌లో గాని ఆర్థికవృద్ధి జరిగింది గాని ఆర్థికాభివృద్ధిలో లేదు. అందరినీ కలుపుకొని పోయేదే ఆర్థికాభివృద్ధి. 25 శాతం యువత అటు నేపాల్‌లో ఇటు భారత్‌లో నిరుద్యోగ నిస్పృహలతో కుటుంబాలకు భారంగా మారిన వారే. చదువుకున్న యువత నిరుద్యోగం ఇంకా ఎక్కువ. నిరుద్యోగుల్లో 60 శాతం వరకు చదువుకున్నవారే. బీటెక్ లాంటి కోర్సు చేసిన వారి నిరుద్యోగిత రేటు 2025 లో 83% వరకు ఉన్నదని, ఉన్న ఉద్యోగాలు కూడా ఎప్పుడు పోతాయో అని సందేహాలు ఉన్నాయి. వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా.. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించి పోతున్నారు. దీనివల్ల కుటుంబం, సమాజం, దేశం అశాంతికి గురి కాబడుతుంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవ సాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాల కులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామి కులలో కేవలం 4.69% మాత్రమే ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికుల విషయానికి వస్తే చైనాలో 24%, అమెరికాలో 52%, యునైటెడ్ కింగ్డమ్ 68%, జర్మనీలో 75%, జపాన్‌లో 80%, సౌత్ కొరియాలో 96% శ్రామికులు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశం లో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కాబట్టి మన దేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశా భివృద్ధి వేగంగా జరుగుతుంది. నేపాల్‌లో 2008లో రాచరిక వ్యవస్థను కూలదోసి కమ్యూనిస్టులు అని చెప్పుకునే ప్రజాస్వామ్యవాదులు నేపాల్‌లో ప్రభుత్వాన్ని స్థాపించారు. 2008 నుంచి 18 సంవత్సరాల్లో అక్కడ 15 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు బహిరంగంగానే అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి పాలకులను గద్దె దించేందుకు పోరాడారు. 2025లో మాజీ రాజు నేపాల్ అంతటా పర్యటించారు. ఆయన సభలకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. నేపాల్ రాచరిక వ్యవస్థను పారదోలి అవినీతి ప్రభుత్వాలను స్థాపించామని ప్రజల్లో ఆలోచన మొదలైంది. ముఖ్యంగా యువత నేపాల్ ప్రభుత్వాన్ని కోలదోయడంలో యువతకూ ఆ దేశ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజకీయ వేత్తలను తరిమికొట్టారు. వారి ఆగ్రహానికి తట్టుకోలేక ప్రధాని కేపీ శర్మ ఓలి, ఆయన మంత్రివర్గ సహచరులు నేపాల్ విడిచి పారిపోయారు. అక్కడి యువత నిరుద్యోగమే ప్రధాన కారణంగా మనకు కనబడుతుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం నేపాల్ యువతలో ఐదుగురిలో ఒకరు నిరుద్యోగులు.. పాలకులు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయారు. మనదేశంలో కూడా 2014లో మన ప్రధాని ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని వాగ్దానం చేశారు. కానీ దానిని నిలబెట్టుకోలేకపోయారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆ లెక్కన 20 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే మన దేశం మెరిసిపోయేది. అలా కాకుండా బిలీనీయర్ల సంఖ్య పెరిగితే దేశం మెరిసిపోతుందనుకోవడం యువతకు అర్థం కావటం లేదు. అందుకే ఇలాంటి పరిణామాలు. ఇలాగే కొనసాగితే భారత్ యువత కూడా నేపాల్ బాట పట్టక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. తస్మాత్ జాగ్రత్త!

# మానవవాద సిద్ధాంత కర్త

కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని



వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాథరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# బ్రిటిష్ ఇండియాలో తొలి తరం వైద్యురాలు

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్య కారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది. "వివాహ హక్కుల పూర్వస్థితి" ని కోరుతూ కోర్టులో దాదాజీ భికాజీ వేసిన భికాజి వర్సస్ రుక్మాబాయి కేసుపై 1885లో రాబర్ట్ హిల్ పిన్హే అనే న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ వివాహ హక్కులపై పూర్వపు ఇంగ్లీషు తీర్పులు



అక్కడ వర్తించవని, అవి పరిణతి చెందిన వయోజనులకు మాత్రమే ఉద్దేశించినవని, ప్రస్తుత కేసులో రుక్మాబాయికి నిస్సహాయ స్థితిలో బాల్యంలో వివాహం అయ్యిందనీ, ఇటువంటి కేసులపై ఇంతకు ముందు హిందూ చట్టాలలో తీర్పు వెలువడ లేదని పేర్కొంటూ కేసును కొట్టివేశాడు. 1886లో ఈ కేసు పునర్విచారణకు వచ్చినప్పుడు జె.డి.ఇన్వెరారిటి, తెలాంగ్ మొదలైన లాయర్లు రుక్మాబాయి పక్షాన వాదించారు. ఈ కేసుపై సమాజంలో రుక్మాబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ అనేక చర్చలు జరిగాయి. కొందరు హిందువులు చట్టం హిందూ ఆచార వ్యవహారాలను గౌరవించడం లేదని ఆందోళనకు దిగారు. పిన్హే తీర్పుపై నేటివ్ ఒపీనియన్, మరాఠా అనే పత్రికలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ దాదాజీ పక్షాన నిలిచాయి. ఈ సమయంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో వరుసగా రుక్మాబాయి వ్రాసిన వ్యాసాలు ప్రజలలో కదలికను తెచ్చింది. ఈ కేసులో 1887, మార్చి 4వ తేదీన జస్టిస్ ఫరాన్ తీర్పు చెబుతూ రుక్మా బాయిని భర్తతో కలిసి ఉండాలని లేదా 6 నెలలు కారాగారంలో ఉండాలని ఆదేశించాడు. రుక్మాబాయి ధైర్యంగా ఈ తీర్పును అంగీకరించే కంటే గరిష్టంగా శిక్షను అనుభవించ డానికి సిద్ధంగా ఉన్నానని బదులు ఇచ్చింది. బాలగంగాధర్ తిలక్ తన "కేసరి" పత్రికలో రుక్మాబాయి తిరుగుబాటు ఇంగ్లీషు చదువుల ప్రభావమని పేర్కొన్నాడు. హిందూ మతం ప్రమాదంలో పడి పోయిందని వ్యాఖ్యానించాడు. మాక్స్ ముల్లర్ ఈ విషయంలో తన అభిప్రాయం చెప్తూ ఈ సమస్యకు న్యాయ పరమైన తీర్పులు సమాధానం కాజాలవని, రుక్మాబాయి విద్యాబుద్ధులే ఆమెను ఆమె కోరిన రీతిలో తీర్పు చెప్పే న్యాయాధి కారిగా మారుస్తుందని అభిప్రాయ పడ్డాడు. 1888లో దాదాజీతో 2000 రూపాయలు చెల్లించి తెగతెంపులు చేసుకునే విధంగా అంగీకారం కుదిరింది. ఆ తరువాత రుక్మాబాయి ఇంగ్లాండులో చదువు కోవడానికి బయలు దేరింది. కామా హాస్పెటల్‌కు చెందిన డా.ఎడిత్ పెచె రుక్మాబాయిని చదువు కోవడానికి ప్రోత్సహించాడు. కావలసిన ధనాన్ని సమకూర్చాడు. ఆమె 1889లో ఇంగ్లాండు వెళ్లి అక్కడి "లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ వుమెన్"లో విద్యనభ్యసించింది. అక్కడ ఆమె చదువుకు పలువురు ఆర్థికంగా అండగా నిలిచారు. 1918లో ఆమె వుమెన్స్ మెడికల్ సర్వీస్‌లో చేరే అవకాశాన్ని తిరస్కరించి రాజ్‌కోట్ లోని స్టేట్ హాస్పిటల్ ఫర్ వుమెన్‌లో చేరింది. ఆమె ముఖ్య వైద్య అధికారిణిగా 35 సంవత్సరాలు పని చేసి బొంబాయిలో 1930లో పదవీ విరమణ చేసింది. తరువాత కూడా ఆమె సంఘ సంస్కరణలను కొనసాగించింది. "పరదా, దాని నిషేధానికి ఆవశ్యకత" అనే కరపత్రాన్ని ప్రచురించింది. 2016లో ఆమె జీవితచరిత్ర ఆధారంగా "రుక్మాబాయి భీమరావ్ రావత్" అనే మరాఠీ సినిమా వెలువడింది. అనంత్ మహదేవన్ ఆ సినిమా దర్శకుడు కాగా తనిషా చటర్జీ ముఖ్య భూమికను నిర్వహించింది.

## యూరియా కొరత వెనుక వాస్తవాలు

తెలంగాణ రాష్ట్రంలో యూరియా పంపిణీపై ప్రతికూల వార్తలను ఈ మధ్య సోషల్ మీడియాలో, వార్తా పత్రికలలో కోకొల్లలుగా చూస్తున్నాం. ఒక వికలాంగ రైతు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడి తీవ్రంగా గాయపడిన సంఘటన మహబూబాబా ద్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగంపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడానికై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో యూరియా పంపిణీని పరిశీలిస్తే వాస్తవంగా కొరత ఉందా? లేదా కృత్రిమంగా సృష్టించబడిందా? అన్న అనుమానాలు కలుగకమానవు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా ఎంత అవసరం అనేది రాష్ట్ర వ్యవసాయశాఖ సీజన్‌ల వారిగా గత నాలుగు సంవత్సరాలలోని సరఫరా, పంపిణీల ఆధారంగా లెక్కించి, ఈ సీజన్‌కు ఎంత అవసరమో నిర్ధారిస్తుంది. ప్రతినెలలో ఈ అంచనాల వివరాలు రాష్ట్ర అధికారులు కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్ శాఖకు తెలియపరుస్తారు. ఈ వివరాలను కేంద్ర మంత్రిత్వశాఖ పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా చర్యలు చేపడుతుంది. అధికారుల అంచనాల ప్రకారం 2025 వానాకాల సీజన్ అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 9లక్షల 80వేల టన్నుల యూరియా అవసరమని ప్రణాళికలు తయారు చేసుకున్నారు. దీనిని రాష్టవ్యాప్తంగా 2020–24 సంవత్సరాలలో వాడబడిన మొత్తం యూరియా నుంచి యావరేజ్‌గా లెక్కించి రూపొందించారు. ఈ సీజన్‌లో పంపిణీ జరిగిన యూరియాను పరిశీలిస్తే సెప్టెంబర్ మొదటి వారం వరకే దాదాపు 8లక్షల 33వేల టన్నుల పంపిణీ పూర్తి అయ్యింది. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్‌లో ఇప్పటికే పంపిణీ చేయబడిన యూరియా 85 శాతం దాటింది. కేవలం 10–15 శాతం పంపిణీ తేడా ఉంది. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత తలెత్తుతుందనే ముందస్తు ఆలోచనతో కేంద్రం నుండి సెప్టెంబర్ మాసం కోటాతో పాటు అదనంగా యురియా కావాలని అడగడం జరిగింది. నిజానికి ఈ కొద్ది యూరియా కొరత రాష్ట్రాన్ని ఇంతలా వేధించదు. కాబట్టి దీని వెనకాల ఉన్న నిగూఢ అంశాలను కూడా మనం అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో రైతులకు యూరియా అందటం లేదనే వార్తలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమైనవి. అప్పుడే కలెక్టర్లు సరైన రీతిలో స్పందించుంటే బాగుండేది. కానీ యూరియా పంపిణీలపై అప్పటికే జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. అలాగే ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన 40శాతం యూరియాను సొసైటీలకు మళ్లించి ఉంటే రైతులకు కొంత ఊరట లభించేది. ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన యూరియా కేవలం పెద్ద రైతుల చేతుల్లోకి వెళ్లింది.

## మెడికల్ సిట్ సాధించిన గిరిజన పేద బిడ్డ శ్రీరామ్ కిఅబినందన

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలో ని మర్రి గుంత తండా నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీరామ్ కి మెడికల్ సీటు సాధించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేసి ఉన్నత విద్యలో రాణించడం సంతోషమని కల్వకుర్తి నియోజకవర్గంలో శ్రీరామ్ నాయక్ ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఉద్యోగంలో రాణించాలని కోరుతూ ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ విజేష్ నాయక్ శక్రు నాయక్, గోపాల్ నాయక్, బుచ్చిబాబు ,బోడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభం

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రాంరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా చింతకాయల సింధుజ లక్ష్మణ్ ఇంద్రమ్మ ఇంటి మొదటి స్లాబ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి గుర్తింపు కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీటీసీ మల్లె కేడీ అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం ఎ. అజీజ్, పంచాయతీ కార్యదర్శి శరత్, కృష్ణయ్య గౌడ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, అంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్టకు 50 వేల రూపాయలు చేయూత

**మాజీ సర్పంచ్ సుగురి సాయికుమార్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలం ఎర్రవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రవల్లి తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ సంతోష్ మాత పానసతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ సూగురి సాయికుమార్ రూ. 50వేలను ఆలయ కమిటీ సభ్యుల కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయికుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సంజీవ, దేవేందర్, లాలు తదితరులున్నారు.

## గాయత్రీ దేవిగా ముమ్మా దేవి



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రైకోడ్ లో దేవీ నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు ముమ్మాదేవి గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అర్చకులు స్తోత్రలు పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

## నేడు తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటన

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు తలకొండపల్లి మండలంలోని పిఎసిఎస్ గోదాం పడకల్ రోడ్డు లో సబ్సిడీ పై రైతులకు వేరుశనగ పల్లి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉదయం 10:30 గంటలకు విచ్చేయుచున్నారు అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగల్ విండో చైర్మన్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## దశదిన కర్మ లో పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు

**ఉపాధ్యాయ రంగానికి రతన్ సింగ్ సేవలు మరువలేని**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ తండ్రి కీర్తిశేషులు రతన్ సింగ్ ఠాగూర్ దశదినకర్మలో భాగంగా పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రతన్ సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో,తలకొండపల్లి మాజీ ఎంపీపి లక్ష్మీదేవి రఘురాములు, సీనియర్ నాయకులు డేవిడ్, ఎం.ఏ. అజీజ్, రాజేందర్ నాయక్, శంకర్, విజయ్ కుమార్ రెడ్డి, పవన్ వాల్మీకి, తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన హెూటల్ అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా కుటుంబానికి 3000 రూపాయాలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్, మాజీ సర్పంచ్ రాములు, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్య క్షులు కొమురయ్య, సంఘం మాజీ అధ్యక్షులు యాదయ్య,కటికల మల్లేష్,కటికేల శేఖర్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు శ్రీను,రాఘవాచారి, మల్లయ్య,నిదురం చెన్నయ్య యాదయ్య, ఆవులబాలకిష్టయ్య,పాండు,పోచయ్య,కృష్ణ,పాలాది శ్రీకాంత్, వారి కుటుంబ సభ్యులు నరసింహ,రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికి బండ తండా కు చెందిన వద్యావత్ రాములు నాయక్ తండ్రి లక్కా అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 24,000 వేల రూపాయల చెక్కును బాధితునికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుడ్డటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు,నెంట శ్రీను, సేవ్య నాయక్, ప్రవీణ్ నాయక్ రవినాయక్, బాలునాయక్, రమేష్ నాయక్, హర్యానాయక్,దేవ్ సింగ్,కేశ్యానాయక్,కాటిక రాములు బాలయ్య, మాద్గుల వెంకటయ్య,శివ ధనుసు, హరిలాల్ నాయక్, తిరుపతినాయక్, సుధాకర్ వెంకటేష్, అనిల్ కుమార్, అజార్,విజయ్, జగన్,శివ,ప్రకాష్, ప్రశాంత్, చింటూ తదితరులు పాల్గొన్నారు

## మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరణ


**అమ్మవారికి ప్రత్యేక పూజలు,భక్తులకు అన్నదానాలు**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు, భవాని మాల దారణ గావించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు.అన్నపూర్ణ అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం దాదాపు 600 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి యొక్క మహిమలు మహిమానితమని, అమ్మవారిని కొలిచిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వసించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించారు.

## రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం

**ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి భారీగా నిధులు కేటాయించింది.254 ప్రకారం పట్టణ అభివృద్ధి పనుల కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేయబడినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.ఈ నిధుల మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ "పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయి. సీసీ రోడ్ల బలోపేతం, డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల నిర్మాణం, కూడళ్ల అభివృద్ధి వంటి పనులకు ఈ నిధులు వినియోగించ బడతాయి. పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు.

## 12 ఏళ్ల సమస్యకు ప్రజావాణితో పరిష్కారం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా కోసం 12 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. గ్రామ నాయకులు సహకరించకపోవడంతో సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది.తన సమస్యను పరిష్కరించుకోవడానికి చివరి ప్రయత్నంగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివరణ ఇచ్చిన బాలక్రిష్ణ గారి సమస్యపై ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో నివాస స్థల పట్టా మంజూరైంది.తన 12 ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించిన సందర్భంగా గుంటి బాలక్రిష్ణ గారు డాక్టర్ చిన్నారెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

# కల్వకుర్తికి ధీటుగా ఆమనగల్లు పట్టణం అభివృద్ధి

### ప్రతి పక్ష పార్టీలు అభివృద్ధికి సహకరించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఆమనగల్లు కల్వకుర్తి మునిసిపాలిటీకి ధీటుగా ఆమనగల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 32 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, నేడు రూ. 10 కోట్లతో మున్సిపాలిటీలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. రూ. 42 కోట్ల అభివృద్ధి పనులతో పాటు మరిన్ని అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఆమనగల్లును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల సొంత భవనాలకు పరిష్కారం చూపిస్తామని అన్నారు.ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ లో ప్రతిపక్షాల కుట్ర ఉంది ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ గత ప్రభుత్వాలు బిజెపి, బీఆర్ఎస్ హయాంలోనే బీజం పడిందన్న విషయాన్ని రైతులు గ్రహించాలని తెలిపారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ లో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు అండగా ఉండి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,మున్సిపాలిటీ కమీషనర్ శంకర్, జిల్లా నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్, బిచ్య నాయక్, నాయకులు కృష్ణ నాయక్, శ్రీశైలం, బాబా, విజయ్, శ్రీనివాసులు, ప్రసాద్, నాసర్ తదితరులు పాల్గొన్నారు

# గాయత్రీ దేవిగా దుర్గమ్మ



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు దుర్గమ్మ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అర్చకులు స్తోత్రలు పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

# అక్రమ భవనాలను అనాధ ఆశ్రమాలకు ఇవ్వాలి


- రెడ్డి సంక్షేమ అక్రమ భవనాన్ని లైబ్రరీకి
- కౌన్సిలర్ అక్రమ భవనాన్ని సంక్షేమ హాస్టల్ కు కేటాయించాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో అక్రమంగా నిర్మించిన రెండంతస్తుల నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు తొలగించిన విషయం తెలిసిందే. పోలీసు బందో బస్తులతో ప్రోక్లైన్ సప్పుల్లతో జనమంతా చూస్తుండగానే అక్రమ భవనాన్ని కూల్చివేశారు మంథని పట్టణంలో ఇంకా అనేక అక్రమ నిర్మాణాలు నిర్మించి ఉన్నాయని కొన్ని అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశాలు ఇవ్వడం కంటే అక్రమంగా నిర్మించిన భవనాలను అనాధ ఆశ్రమాలకు లేదా సంక్షేమ హాస్టళ్లకు కేటాయించే గొప్ప ఆలోచన చేయాలని అక్రమ భవనాలను కూల్చడం వలన ప్రభుత్వానికి ఖర్చు అధికారులకు నిందలు తప్ప మరేం మిగలవని అవే అక్రమ భవనాలను కూల్చకుండా పూర్తిగా నిర్మాణమైన తర్వాత అనాధ ఆశ్రమాలకు లేదా సంక్షేమ హాస్టళ్లకు లేదా నిరుద్యోగులకు ఉపయోగపడే స్టడీ సర్కిల్ లకు, లైబ్రరీలకు కేటాయించాలని ఇది వరకే నిర్మించిన అక్రమ భవనాలను కూల్చినప్పటికిని అక్రమంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ భవనాన్ని స్టడీ సర్కిల్ కు లైబ్రరీకి సదరు కౌన్సిలర్ అక్రమంగా ప్రధాన రహదారి పక్కన నిర్మించిన అక్రమ భవనాన్ని ఎస్టి గిరిజన సంక్షేమ హాస్టళ్లకు కేటాయించాలని లేదా నూతనంగా ప్రభుత్వాలు నిధులను కేటాయించి ప్రభుత్వ శాఖలకు భవనాలను నిర్మించే కంటే అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రభుత్వ శాఖలకు ఉపయోగించుకోవాలని ఇలాంటి మంచి నిర్ణయాలు చేయడంలో అధికారులు ముందుండాలని ఇలా చేయడం వలన ఇకనైనా అక్రమ భవనాలను నిర్మించే వారిలో మార్పు వస్తుందని అక్రమంగా నిర్మించిన అక్రమ భవనాలను కూల్చివేయకుండా అనాధ ఆశ్రమాలకు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశాడు..

# నియోజకవర్గ ప్రజలందరికీ ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం








### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### 250 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం పలుగు తండా గ్రామ పంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ నాల్గవ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో దాదాపుగా 250మందికి గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,నిపుణులైన వైద్యుల బృందంతో వారి వారి రిపోర్ట్ ప్రకారం ఆరోగ్య పరిరక్షణకు తగు సలహాలు,సూచనలతో పాటు,అందరికి కూడా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంలోసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ఆరోగ్య సేవలు చేరే వరకు ఈ మెడికల్ క్యాంపులు కొనసాగుతాయని, ప్రజల అభివృద్ధి, ఆరోగ్య రక్షణ కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని,మారు మూల గ్రామాల ప్రజలకు కూడా ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తూ,ప్రతి అందరికి వైద్య పరీక్షల నిర్వహణతో వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ,ఆరోగ్యవంతమైన కల్వకుర్తి గా చూడడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.మా తండా అభివృద్ధికి సుంకిరెడ్డి ఎల్లపుడు తోడుగా ఉన్నారని,గతంలో మా తండా అభివృద్ధికి పెద్ద ఎత్తున సి.సి రోడ్ల నిర్మాణం కూడా చేశారని ఈరోజు మా తండాలో ఇలాంటి మెడికల్ క్యాంప్ రావడం మా అదృష్టమని, ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య పరీక్షలు ఎవరు కూడా నిర్వహించలేదని,మా తండా ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటామని సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్ కొండ తండా మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ రవీందర్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్ గేమ్య బిచ్య నాయక్,రాజు,జీవుల, హర్యా,భాస్కర్ రఘు సాయి నరసింహ గోప్య,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

### రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని అన్నారు. చెత్తను రీ సైకిలింగ్ చేయడానికి అనుకూలంగా తడిచెత్త పొడి చెత్త గా వేరు చేసే పద్ధతులను విద్యార్థులకు వివరించి వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ సానిటరీ జవాన్ అశోక్ ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ కరుణాకర్, మహేందర్ కళాశాల అధ్యాపకులు మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు. కాగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా " ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్ " నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం నిర్వహించనున్నారు.

# రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఆశీర్వాదంతో పట్టణ ప్రజలు సంతోషంగా ఉండాలి





### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూనవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటు,పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు ఎంగిలి బాలకృష్టయ్య, అప్పం శ్రీను,బీమనపల్లి దుర్గయ్య,రచ్చ శ్రీరాములు, అవ్వారి శివలింగం,చెరుకు రవి,ఎంగిలి ప్రసాద్,ఎంగిలి శ్రీధర్,మసున గిరి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉండాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు.

### కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి పటేల్.

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల పరిధిలోని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్జీవో)సభ్యులు హైదరాబాదులోని బీసీ సాధికారిక భవనంలోని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం నుంచి సభ్యులం పాల్గొనడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక వార్తలు అందించడమే లక్ష్యంగా పత్రిక వెలసినది అని అన్నారు. సమ సమాజం స్థాపనలో భాగస్వాములు కాబోతున్న పత్రిక కు ముఖ్య అతిథులుగా వచ్చిన వారందరూ శుభాభివందనములు తెలియజేశారు. నిజాన్ని నిర్భయంగా రాయడమే లక్ష్యం అని అన్నారు. ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిటీ వివిధ రాష్ట్రల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుల భద్రయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు, కర్ణాటక రాష్ట్రా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి పటేల్, రాష్ట్ర పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, అఖిలభారత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పోలిశెట్టి విశ్వనాథం రెడ్డి, హైకోర్టు మాజీ హోంశాఖ ఏజీపీ గౌతమ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివ వీరారెడ్డి, తెలంగాణ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల మురళి, మాంచాలక్క, వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మేధావులు, జర్నలిస్టులు, అధికారులు, న్యాయవాదులు, జాతీయ ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, తాలూకా ప్రతినిధులు, అందులో భాగంగానే నాగర్ కర్నూల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు, వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం నాయకులు డేగ శేఖర్ యాదవ్, కోళ్ల అంజి, తగరం ఉగ్ర నరసింహ పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్ -24:** సెప్టెంబర్ 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 న ఉదయం 10 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఎలిగేడు జూలపల్లి ధర్మారం మండలాలు, సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శ్రీరాంపూర్ పెద్దపల్లి మండలాలు, కాకతీయ కళ్యాణ మండపం ఎన్టిపిసి నందు పాలకుర్తి అంతర్గాం,రామగుండం మండలాలకు చెందిన ఎన్నికల అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 27న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ నందు ఓదెల సుల్తానాబాద్ మండలాలకు, జేఎన్టీయూ మంథని నందు కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని మండలాల కు చెందిన ఎన్నికల అధికారులకు. శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ప్రొసైడింగ్ అధికారుల ఆర్డర్స్ను సంబంధిత ఎంపీడీవోలకు పంపించడం జరిగింది ఎంపీడీవోలు



ఆర్డర్ కాపీలు సర్వ్ చేసి ట్రైనింగ్ కు హాజరయ్యేటట్లు చూడవలసినదిగా ఆదేశించడం జరిగిందన్నారు.

# నానబెట్టిన బియ్యం బతుకమ్మ
# ఆహ్లాదకర వాతావరణంలో బతుకమ్మ సంబరాలు

**అగ్నిధారాన్యూస్"( సంగారెడ్డి )"**పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల గీతాలు, గౌరమ్మ పూజలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా ఐకమత్యంతో జరుపుకోవాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి అన్నారు. నానబెట్టిన బియ్యం బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు సంక్షేమ శాఖల సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి, ఆడి, పాడి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా ఆహ్లాదకర వాతావరణంలో నానబెట్టిన బియ్యం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బతుకమ్మ పండుగ పెద్దల అమావాస్య తరువాతి రోజు నుంచి ప్రారంభమై తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతుందన్నారు. పల్లెలు పట్టణాల్లో ఎక్కడ చూసినా తెలంగాణా సాంస్కృతిక పండుగ



వాతావరణం కనిపిస్తుందన్నారు సృష్టిస్తుంది. ఈ వేడుకలలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, ఈ డిఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు చిల్డ్రన్స్ హెూమ్ పిల్లలు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శరన్న నవరాత్రులు బాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు





**మూడవ రోజు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

**ప్రత్యేక పూజలు నిర్వహించి రక్తదాన శిబిరం ప్రారంభించిన జూలూరు రమేష్ బాబు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ పరిధిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఫౌండేషన్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ఆవరణలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకొని సాటి వారికి ఆపదలో సహాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవరాత్రుల కమిటీ అధ్యక్షులు గద్దె రవి కుమార్, కల్వ రమేష్, వాస శేఖర్ అప్పాయిపల్లి శ్రీను, సంబు ముత్యాలు, పాపిశెట్టి ప్రసాద్, కంది ప్రవీణ్, నితిన్, కల్వ కిషోర్, శివ రాఘవేందర్, జూలూరి వీరేష్ వర్కాల భాస్కర్ రెడ్డి, మోహన్, నరసింహ రాజు తదితరులు ఉన్నారు.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**- మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..**

మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్,



టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి



**మంచిర్యాల :** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని చెప్పారు వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా ఈ.ఈ. లక్ష్మీనారాయణ ఎ.ఈ.ఈ. అనూషఎసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి శాసనసభ్యులు**
**చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి :** మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామా ల్లో బుధవారం రూ. 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింత కుంట విజయరమణా రావు అందజేసి, వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుం దని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నా రు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నా రు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు కు తీసుకువెళ్లే వీలుంటుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపం డు సంపత్, బొక్కలా సంతోష్, అర్క్యాటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మన్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీని తగ్గింపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**హైదరాబాద్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన రాష్ట్ర పదాధికారులతో బుదవారం సమావేశం జరిగింది. కొత్తగా నియామకమైన ఆఫీస్ బేరర్స్తో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తొలిసారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు , రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రణాళిక రూపొందించడం జరిగింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈఎస్ ఇలా అనేక వర్గాలకు లబ్ధి కలిగేలా జీఎస్టీని తగ్గిస్తూ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లున్ తెలిపారు. తగ్గించిన జీఎస్టీ కూడా అమలులోకి రావడం జరిగింది. దీనిపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వినియోగదారులను కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వదేశీ ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని కూడా తీర్మానించారు. ముఖ్యంగా సెప్టెంబరు 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ గారి జీవన ప్రయాణంపై ప్రత్యేకంగా 'మేరా దేశ్ పహలే' కల్చరల్ కార్యక్రమం హైటెక్ సిటీలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో "మేరా దేశ్ పహలే" కల్చరల్ కార్యక్రమం జరుగనుంది.

# ఐక్య పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఏజెన్సీ ఎస్సీ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దుర్గం నగేష్**



**అగ్ని ధార న్యూస్,(ఉట్నూర్):** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీ కులాల సమస్యలు ఐక్య పోరాటాలతోనే పరిష్కారం అవుతాయని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏ కేంద్రంలో ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక కో కన్వీనర్ దావుల రమేష్ ఆధ్వర్యంలో ప్రజ్ఞశీల్ కాంబ్లే అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ , కో కన్వీనర్ జి రమేష్ లతో కలిసి దుర్గం నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .ఏజెన్సీ లో ఎస్సీలు దశాబ్దాలుగా తాతల తండ్రుల కాలం నుండి నివసిస్తున్నా ఎలాంటి హక్కులు లేకపోవడంతో రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన చెందారు. గత 25 సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కులు ఏజెన్సీ ఎస్సీలకు కల్పించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు వివిధ రకాలుగా మొరపెట్టుకుంటున్నప్పటికీ ఇంతవరకు ఫలితం లేకపోయిందన్నారు. కనుక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో హక్కుల సాధనకు దశ, దిశా నిర్మాణంతో కార్యాచరణ రూపొందించి శ్రీకరణ శుద్ధితో దశలవారీగా ఉద్యమాలు చేపడితేనే హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు, స్వతంత్రానికి పూర్వం 1817 జార్జ్ సెయింట్ పోర్టు నివేదిక ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం ఏజెన్సీ ఎస్సీలను హిల్ ట్రైబ్స్ గా గుర్తించి హక్కులు ఇచ్చారని గుర్తు చేశారు . కానీ ఇప్పటి పాలకులు ఏజెన్సీ దళితులను నాన్ ట్రైబల్ తో జతకట్టి భూమిపై హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంఘిక రాజకీయ అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నైనా తమకు న్యాయం జరుగుతుందని ఎంతోమంది ఏజెన్సీ దళితులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఆత్మ బలిదానాలు కూడా చేసుకున్నారని వాపోయారు. కొత్తగా ఏర్పడ్డ బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏజెన్సీ దళితుల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏజెన్సీ ఎస్సీలకు న్యాయం చేస్తానని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీలు ఎంపీటీసీ స్థానాలు ఎస్సీ కులాలకు అమలు చేయాలని కోరారు..లేనిపక్షంలో తిరుగు బాటుఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులకు సంస్థ నిర్మాణం గ్రామస్థాయి వరకు విస్తరణ చేయాలని ఆదేశించారు. త్వరలో హైదరాబాద్ రాజధాని కేంద్రంగా పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుత రమేష్ బాబు, రాష్ట్ర కో కన్వీనర్లు నర్సింగ్ మోర్, కొమ్ము విజయ్, నాగోరావ్ ఝాడే ఆదిలాబాద్ కన్వీనర్ కాటం రమేష్, జిల్లా కో కన్వినర్లు కాంబ్లె ప్రజ్ఞశీల్ సంతోష్ మానే, జాడి వెంకటేష్ నేత, కాంబ్లె భగవాన్, కాంబ్లె నరహరి, రాజవర్ధన్ మాస్కె, రాందాస్ జాదవ్,భీమ్ దాస్ కాంబ్లె,సంతపురి రాజేశ్వర్ ,కాంబ్లె నరహరి,సంతోష్ మహానీ బిందాస్ కాంబ్లే,రాందాస్ జాదవ్,సంతపురి రాజేశ్వర్ రాజ వర్ధన్ రాజ వర్ధన్ ఎం,గన్న మహేష్,విరగట్టి సాయికుమార్ తో పాటు పెద్ద ఎత్తున దళిత నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 1258 బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** సింగరేణిలో బదిలీ వర్కర్లను క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం ఒక ప్రకటనలో తెలిపారు.భూగర్భ గనులు,ఓపెన్ కాస్ట్ లు,సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి1గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా క్రమ బద్ధీకరిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.2024 డిసెంబర్ 31 అంతకు ముందు సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు,ఓపెన్ కాస్ట్ లలో,సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించ డానికి యాజమాన్యం అంగీకరించిందని,ఈ మేరకు ఉత్తర్వు లు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ విషయం పై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రుతో గుర్తింపు కార్మిక సంఘం (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్) ఏఐటియూసి జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు బలరాం వెల్లడించారు.అందుకనుగుణంగా క్రమబద్ధీకరణ ప్రతిపాదన లు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్),ఐ ఆర్ అండ్ పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు సీ అండ్ ఎండి ఆదేశాలు జారీ చేశారు.అర్జీటులో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా భూపాలపల్లిలో 250 మంది,శ్రీరాంపూర్ ఏరియాలో 241 మంది,అర్జీ3 అండ్ అడ్రియాల ఏరియాలలో 167 మంది ఆర్జీవన్ లో 156 మంది,మందమర్రిలో 64 మంది,కార్పోరేట్ లో 21 మంది,కొత్తగూడెంలో 20 మంది,మణుగూరు ఏరియాలో 19 మంది,బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి,ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకస్తున్న ట్లుగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# దసరా పండుగకు టీజీఎస్ఆర్టీసీ పెంచిన అదనపు బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి

**హిందువుల పట్ల ఆర్టీసీ చూపుతున్న వివక్షతను వ్యతిరేకేస్తున్నాం**

**మంథని డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు**



**మంథని :** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగను పురస్కరించుకుని 50 శాంతం అదనపు బస్సు చార్జీలను పెంచుతు హిందువుల పట్ల చూపుతున్న వివక్షతను వ్యతిరేకేస్తున్నామని, పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ.డిమాండ్ చేసింది. బుధవారం మంథని బస్టాండ్ లో బస్సు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నాయకులు పెంచిన అదనపు చార్జీలను తగ్గించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దసరా పండగను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట రోడ్డు రవాణా సంస్థ 50శాతం చార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇది పల్లె వెలుగు బస్సులకు కూడా వర్తిస్తాయని చెప్పడం జరిగిందన్నారు. కేవలం హిందువుల పండగలు వచ్చినపుడు మాత్రమే ఆర్టిసి చార్జీలను పెంచడం గర్హనీయమన్నారు. ఈ రాష్ట్రంలో హిందువులు రెండవ తరగతి పౌరులా అని ప్రశ్నించారు. రంజాన్ మాసంలో, క్రిస్మస్ కు బస్సు చార్జీలు పెంచకుండా కేవలం హిందువుల పండగలకి మాత్రమే పెంచడం అనేది హిందువుల పట్ల చూపుతున్న వివక్షకు తార్కాణం కదా అన్నారు. హిందువుల పండగలప్పుడు మాత్రమే ఆర్టిసి బస్సుల మెయింటేన్స్ పెరుగుతుందా అన్నారు. ఇప్పుడు పెట్రోల్ ,డీజిల్ ధరలు కూడా పెరగలేదు కదా మరి మీరు 50 శాతం అదనపు చార్జీలు ఎందుకు హిందువుల మీద రుద్దుతున్నారన్నారు. వెంటనే పెంచిన 50శాతం అదనపు చార్జీలను రద్దు చేయాలన్నారు. హిందువుల దసరా పండగ దృష్ట్యా వాళ్ళు సొంత గ్రామాలకు వెళ్లి సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భావిస్తే ఈ పండగసీజన్లో 50శాతం రాయితీ ఇవ్వాలని విశ్వ హిందు పరిషత్ మంథని ప్రకండ డిమాండ్ చేస్తున్నదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త, ధర్మజాగారణ జిల్లా ప్రముఖ్ కనుకుంట్ల స్వామి,ఉపాధ్యక్షులు రావుల సతీష్,బోట్ల ఆంజనేయులు, కార్యదర్శి బత్తుల సత్యనారాయణ,సహాయ కార్యదర్శులు గుండా శ్రీనివాస్, నామని నగేష్, సత్సంగ్ ప్రముఖ మెడగోడి రాజమౌళి, సామజిక సమరసత ఎరుకల పోశం,గోరక ప్రముఖ నూక శ్రీనివాస్, మందిర్ మట్ ప్రముఖ కొమురవెల్లి హరీష్, దొరగోర్ల రవీందర్, తుర్పాటి రాము, కనదునురి ఈశ్వర్, మాచిడి శ్రీధర్ లు పాల్గొన్నారు.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు. ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘం కు సహకరించాలని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు క్రీడా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ట్రాఫిక్,పట్టణ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల :** దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు. జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీ, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 లీ 7 గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట సీ.ఐ కరుణాకర్ ఎస్.ఐ లు కుమారస్వామి,మల్లేష్ ,రవి కిరణ్ ,సుప్రియ,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థిని

**జగిత్యాల :** నిజామాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చల్ గల్ జడ్పి హైస్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతాదేవి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ టోర్ని కి చల్ గల్ జడ్పి స్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని, ఈ టోర్ని లో తన ప్రతిభ ను కనబరస్తుందని హెచ్. ఎం. ఆశాభావం వ్యక్తం చేశారు. టోర్ని కి ఎంపికైన విద్యార్థిని శిరీన్ ను హెచ్. ఎం. తోపాటు పి. డి. వెంకట లక్ష్మి, ఆ పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కోరుట్ల :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వైద్యాధికారి ని డాక్టర్ స్వాతి లక్ష్మణ్ తెలిపారు. బుధవారం అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ యొక్క కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, గైనకాలజిస్ట్ డాక్టర్ రూహి మంజూర్, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ ఇంతియాజ్ అలీ,జనరల్ సర్జరీ నిపుణులు డాక్టర్ అచ్యుత్ పాల్గొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులతో పాటు 114 మంది సద్వినియోగం చేసుకున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి లక్ష్మణ్, డాక్టర్ రాధా రాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మజీద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజల కోరిక మేరకు ట్రాఫిక్ ఆంక్షలు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలో సుభాష్ రోడ్డు, పుష్పాంజలి ఎక్స్ రోడ్, ఓల్డ్ మార్కెట్ మాంగల్య షాపింగ్ మాల్ రోడ్లలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగింది సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ఆన్నారు. మెయిన్ రోడ్ నుండి సుభాష్ రోడ్డు వెళ్లే వాహనదారులు మోటార్ సైకిల్ పై మాత్రమే వెళ్లాలి ఆటోలలో కార్లలో వెళ్లడానికి వీల్లేదు. పుష్పాంజలి ఎక్స్ రోడ్ నుండి సుభాష్ రోడ్డుకు వచ్చే వాహనదారులు మోటార్ సైకిల్ పై మాత్రమే రావాలి. మార్కెట్ నుండి మాంగళ్య షాపింగ్ వరకు మోటర్ సైకిల్ పై వెళ్ళాలి అటువైపు నాలుగు చక్రాల వాహనాలు ఆటోలను అనుమతించడం లేదు. సంతోష్ మాత టెంపుల్ నుండి ప్రజలు మోటార్ సైకిల్ పై మాత్రమే రావాలి. బురుజు నుండి సుభాష్ రోడ్డు వల్లే ప్రజలు మోటార్ సైకిల్ పై మాత్రమే వెళ్లాలి, రెండు వైపులా నాలుగు చక్రాల వాహనాలను ఆటోలను అనుమతించడం లేదు, ట్రాన్స్పోర్ట్ వాహనాలు ఉదయం 10 గంటల లోపు ట్రాన్స్పోర్ట్ లో సామాను దించి బయటకు వెళ్ళిపోవాలి, లేనిపక్షంలో మరియు రాత్రి 8 గంటల తర్వాత ట్రాన్స్పోర్ట్ వాహనాలు వెళ్లి ట్రాన్స్పోర్ట్ లో సామాను దించవచ్చు. వాహనదారులు ప్రజలు పండుగ రోజులలో పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, వ్యాపారాలు చేసుకోవాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com